అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు

ఖలీల్‌వాడి, జూన్ 14 : జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను వసూలు చేస్తున్న, నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను విక్రయిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుకు బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు అభిలాష్‌రెడ్డి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు వారి ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, పాఠ్యపుస్తకాలు, ఇతర వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తూ, పాఠశాలలోనే కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులను బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. చట్టవిరుద్ధంగా నడుపుతున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంగాధర్, ఈశ్వర్‌గౌడ్, అరవింద్, ఈశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీసీజీ వ్యాక్సిన్‌పై శిక్షణ

డిచ్‌పల్లి, జూన్ 14 : మండలకేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశకార్యకర్తలకు బీసీజీ వ్యాక్సిన్‌పై శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. క్షయ వ్యాధి నివారణ జిల్లా అధికారి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు పైబడి పొగతాగడం అలవాటు ఉన్న వారు, గతంలో టీబీ వ్యాధిగ్రస్తులు, ఐదేండ్ల క్రితం టీబీ మందులు వాడిన వారు వివరాలను నమోదు చేయించుకొని, వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. 60 ఏండ్లు పైబడిన వారికి తప్పకుండా వయోజన బీసీజీ వ్యాక్సిన్ ఇవ్వాలని సూచించారు. సమావేశంలో ఆరోగ్య విస్తీర్ణాధికారి శంకర్, రవికుమార్, ప్రవంతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖాన ఆధ్వర్యంలో వైద్యశిబిరం

ధర్పల్లి, జూన్ 14 : మండలకేంద్రంలో ప్రభుత్వ దవాఖానలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. జిల్లాకేంద్రం నుంచి వచ్చిన ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్ వైద్యులు రోగులకు ఉచితంగా వైద్య సేవలందించారు. రోగులను పరీక్షించి వారికి కావాల్సిన మందులను అందజేశారు. కార్యక్రమంలో ఆర్థోపెడిక్ వైద్యుడు పరీక్షిత్, ఈఎన్‌టీ వైద్యురాలు శిల్ప, మండల వైద్యాధికారి సుశాంత్‌రెడ్డి, వైద్యులు శశిధర్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ధర్మారంలో రక్తదాన శిబిరం

ఖలీల్‌వాడి/ డిచ్‌పల్లి, జూన్ 14 : ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం గ్రామంలో ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు సహకారంతో సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ తుకారాం రాథోడ్ ప్రారంభించారు. గ్రామస్తులు 42 యూనిట్ల రక్తం దానం చేసినట్లు బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు తెలిపారు. అనంతరం రక్తదానం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూర్య ఆరోగ్య సంస్థ చైర్మన్ ఉదయ సూర్యభగవాన్ చేకూరి, సంస్థ ప్రతినిధులు కె.రామకృష్ణ, పి.నాగేశ్వర్‌రావు, రాజేంద్రకుమార్, విక్రమ్, ప్రశాంత్, వినోద్, డీపీఎం సుధాకర్, ప్రభుత్వ జనరల్ దవాఖాన బ్లడ్ బ్యాంకు సిబ్బంది వాసు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఒకరిపై కేసు నమోదు

వినాయక్‌నగర్, జూన్ 14 : యూట్యూబ్ చానల్‌లో తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని పంచాయతీ సెక్రటరీ ఫిర్యాదు చేయడంతో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై మహేశ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం గుండారం జీపీ పరిధిలో రాజలింగం ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన ప్రభుత్వ స్థలంలో రేకులషెడ్డు వేసుకొని కిరాణా షాపు నడుపుతున్నాడు. ఎన్నికల సమయంలో కిరాణాషాపు వెనుక భాగంలో అక్రమంగా పిల్లర్లు వేసి, ఇటుకలతో గోడలు కట్టడంతో గ్రామస్తులు.. సెక్రటరీతో కలిసి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. గత నెల 27న సెక్రటరీ.. సిబ్బందితో కలిసి అక్రమంగా నిర్మించిన పిల్లర్లు, గోడలను పొక్లెయిన్‌తో తొలగించారు. సెక్రటరీని బూతులు తిట్టి, చంపుతానని బెదిరింపులు పాల్పడడంతోపాటు రాజలింగం అతడి యూట్యూబ్ చానల్‌లో కార్యదర్శిపై అసత్య ప్రచారం చేశాడు. కార్యదర్శి టేకుర్తి సుధాకర్‌రెడ్డి పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'మిషన్ భగీరథ' సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- సిబ్బందికి అధికారుల సూచన
- గ్రామాల్లో సర్వే పరిశీలన

చందూర్‌లో మిషన్ భగీరథ సర్వేలో భాగంగా ఇంటి యజమానితో మాట్లాడుతున్న డీపీవో తరుణ్

మోస్రా (చందూర్)/ ముప్కాల్/ డిచ్‌పల్లి/ ధర్పల్లి/ ఇందల్వాయి, జూన్ 14 : జిల్లావ్యాప్తంగా గ్రామాల్లో చేపడుతున్న మిషన్ భగీరథ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, ఇంటి యజమానులు, నల్లాల వివరాలను ప్రత్యేక యాప్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులు.. సిబ్బందికి సూచించారు. జిల్లాలోని పలు గ్రామాల్లో శుక్రవారం చేపట్టిన సర్వేను అధికారులు పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

చందూర్, మోస్రా మండలకేంద్రాల్లో చేపట్టిన మిషన్ భగీరథ సర్వేను డీపీవో తరుణ్ పరిశీలించారు. నీరు వృథా కాకుండా నల్లాలకు ఆన్, ఆఫ్ చేసే ట్యాప్‌లు ఉండేలా చూడాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఆయన వెంట ఎంపీవో తారాచంద్, కార్యదర్శి సాయిలు ఉన్నారు.

ముప్కాల్ మండలకేంద్రంలో చేపట్టిన సర్వేను డీఎల్పీవో శివరామకృష్ణ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఎంపీవో భరత్‌చంద్రను సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలన్నారు.

డిచ్‌పల్లి మండలంలోని ముల్లంగి (ఐ) గ్రామంలో కొనసాగుతున్న మిషన్ భగీరథ ఇంటింటి సర్వేను డీఎల్పీవో శ్రీనివాస్ పరిశీలించారు. పది రోజుల పాటు సర్వే నిర్వహించి, నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. మండలంలోని యానంపల్లి, సుద్దపల్లిలో నిర్వహిస్తున్న సర్వేను ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు.

ధర్పల్లి మండలంలోని హోన్నాజీపేట్, వాడి, సీతాయిపేట్ తదితర గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను ఎంపీడీవో బాలకృష్ణ పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి తాగునీటి సరఫరాపై ఆరా తీశారు. ప్రాజెక్టు రామడుగు గ్రామంలో చేపడుతున్న సర్వేను మిషన్ భగీరథ వాటర్ ఇంట్రా ఈఈ రాకేశ్ పరిశీలించారు. నీరు అన్ని ఇండ్లకు అందుతున్నదా? ఇంకా ఎన్ని ఇండ్లకు అందాల్సి ఉన్నది తదితర వివరాలను యాప్‌లో నమోదు చేస్తున్నామని ఎంపీడీవో తెలిపారు. వారి వెంట ఎంపీవో రాజేశ్, ఏఈ దామోదర్ ఉన్నారు.

ప్రాజెక్ట్ రామడుగులో అధికారులకు సూచనలు చేస్తున్న మిషన్ భగీరథ వాటర్ ఇంట్రా ఈఈ రాకేశ్

ఇందల్వాయి మండలంలోని తిర్మన్‌పల్లి, వెంగళ్‌పాడ్, గన్నారం గ్రామాల్లో చేపట్టిన సర్వేను ఎంపీడీవో అనంతరావు పరిశీలించారు. మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ఉన్న వారి వివరాలను ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. నల్లవెల్లి, సిర్నాపల్లి, గౌరారం గ్రామాల్లో చేపట్టిన సర్వేను ఎంపీవో రాజ్‌కాంత్‌రావు పరిశీలించారు.

నియోజకవర్గ సమస్యలను పరిష్కరించండి

- ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు అర్బన్ ఎమ్మెల్యే విజ్ఞప్తి

జూపల్లి కృష్ణారావుకు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

వినాయక్‌నగర్, జూన్ 14 : నిజామాబాద్ ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును తెలంగాణ సచివాలయంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌ఫాల్ సూర్యనారాయణ శుక్రవారం కలిశారు. నియోజకవర్గంలోని పలు సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు. నాగారంలో, కలెక్టరేట్ బైపాస్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లకు, సివిల్ ఎమినిటీస్ కోసం నిధులు మంజూరు చేసి, పేదలకు ఇండ్లు కేటాయించాలని కోరారు. జిల్లా ప్రభుత్వ దవాఖానలో మౌలిక వసతులు, వైద్యుల కొరత తీర్చాలని, నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు.

ఎల్‌వోసీ అందజేత

వినాయక్‌నగర్, జూన్ 14 : నగరంలోని వినాయక్‌నగర్‌కు చెందిన ధర్మవీర్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. చికిత్స కోసం బాధిత కుటుంబీకులు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణను సంప్రదించగా.. రూ.1.75 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించారు. హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో ధర్మవీర్ కుటుంబీకులకు అర్బన్ ఎమ్మెల్యే శుక్రవారం అందజేశారు.

రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహను నిజామాబాద్ జిల్లా వైద్యుడు, ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ తెలంగాణ జనరల్ సెక్రటరీ డాక్టర్ విశాల్ అకులతోపాటు పలువురు వైద్యులు హైదరాబాద్‌లో శుక్రవారం కలిశారు. జూన్ 22, 23వ తేదీల్లో ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ -తెలంగాణ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించే 'అడిక్షన్ సైకియాట్రీ' సదస్సుకు సంబంధించిన పోస్టర్లను మంత్రితో కలిసి ఆవిష్కరించారు.

-ఖలీల్‌వాడి, జూన్ 14

విత్తన, ఎరువుల దుకాణాల తనిఖీ

డిచ్‌పల్లి/ సిరికొండ, జూన్ 14 : డిచ్‌పల్లి మండలంలోని విత్తన, ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి రాంబాబు శుక్రవారం తనిఖీ చేశారు. రైతులకు విక్రయించిన విత్తనాల రకాల కంపెనీ, లాట్ నంబర్, రైతుల వివరాలను రిజిస్టర్లను నమోదు చేయాలని దుకాణ యజమానులకు సూచించారు. ఎరువులను ఈ-పాస్ మిషన్ ద్వారానే విక్రయించాలని ఆదేశించారు.

సిరికొండ మండలకేంద్రంతోపాటు మైలారం, కొండూర్, రావుట్ల గ్రామాల్లోని ఫెర్టిలైజర్ దుకాణాలను ఏడీఏ ప్రదీప్‌కుమార్ తనిఖీ చేశారు. డివిజన్‌లో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు అవసరమున్నంత మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి వెంకటేశ్, సిబ్బంది ఉన్నారు.

సర్టిఫికెట్ల అందజేత

కోటగిరిలో మహిళలకు సర్టిఫికెట్లను అందజేస్తున్న రమేశ్‌బాబు

కోటగిరి, జూన్ 14 : మండలకేంద్రంలో మూడు నెలల క్రితం అభయ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా 30 మంది మహిళలకు ఉచితంగా మగ్గం శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి కావడంతో 30 మందికి హైస్కూల్ ఆవరణలో ఎత్తొండ పశువైద్య సహాయకురాలు మంజుల, కో-ఆర్డినేటర్ రమేశ్‌బాబు శుక్రవారం సర్టిఫికెట్లను అందజేశారు.

కేర్ డిగ్రీ కళాశాలలో కొత్త కోర్సులకు అనుమతి

ఖలీల్‌వాడి, జూన్ 14 : జిల్లా కేంద్రంలోని కేర్ డిగ్రీ కళాశాలలో బీబీఏ, బీసీఏ గ్రూప్‌లకు ఏఐసీటీఈ అనుమతి ఇచ్చిందని కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ తెలిపారు. కళాశాలలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కేర్ కళాశాలలో బీబీఏ, బీసీఏ, డేటా సైన్స్, ఫుడ్ టెక్నాలజీ తదితర కోర్సులు సైతం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సమావేశంలో ప్రిన్సిపాల్ బాలకృష్ణ, సందేశ్, కొయ్యాల శంకర్, సందీప్, విజయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

ఖలీల్‌వాడి, జూన్ 14 : నగరంలోని 22వ డివిజన్ (వినాయక్‌నగర్)లో మేయర్ దండు నీతూకిరణ్ శుక్రవారం పర్యటించారు. పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. మురికి కాలువలను శుభ్రం చేయాలని, ఇంటింటికీ తిరుగుతూ చెత్తను సేకరించాలని మున్సిపల్ కార్మికులకు సూచించారు. వినాయక్‌నగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను పరిశీలించారి, ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వినాయక్‌నగర్‌లోని మున్సిపల్ శానిటేషన్ జోన్ -2 కార్యాలయంలో కార్మికుల హాజరు పట్టిక, నసీం కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు.

పనిముట్లు అందజేయాలని నిరసన

ఖలీల్‌వాడి, జూన్ 14 : అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నిరసన తెలిపారు. ఏఐటీయూఈసీ అనుబంధ సంఘం మున్సిపల్ పబ్లిక్ హెల్త్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు సుధాకర్, ప్రధానకార్యదర్శి నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. తమకు బెనిఫిట్స్, సబ్బులు, నూనెలు, బట్టలు, కుట్టు కూలీలు, పనిముట్లు, చీపుర్లు, గ్లౌజులు, బూట్లు, రేయిన్ కోట్ అందజేయడంతోపాటు ఈఎస్ఐలో కుటుంబసభ్యుల పేర్లు నమోదు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కార్మికులు కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మకరంద్‌కు వినతిపత్రం అందజేశారు.

బస్సు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

ఆర్మూర్‌టౌన్, జూన్ 14 : ఆర్మూర్ బస్టాండ్‌లో ఈనెల 12వ తేదీన బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నిర్మల్‌కు చెందిన సుజాత (55) శుక్రవారం మృతిచెందింది. సుజాత తన కూతురు ఇంటికి నిర్మల్ నుంచి ఆర్మూర్‌కు రాగా.. బస్టాండ్‌లో బస్సు రివర్స్ తీసే క్రమంలో ఆమె కాళ్లపై నుంచి వెళ్లింది. ఈ ప్రమాదంలో సుజాత రెండు కాళ్లు నుజ్జునుజ్జయ్యాయి. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందింది.

మెరిట్ స్కాలర్‌షిప్‌నకు విద్యార్థుల ఎంపిక

మోర్తాడ్/ఆర్మూర్‌టౌన్, జూన్14: మోర్తాడ్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని అంజలి నేషనల్ మెరిట్-కం మీన్స్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్)నకు ఎంపికైంది. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు శుక్రవారం విద్యార్థినిని అభినందించారు. డిసెంబర్ 2023లో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలో అంజలి అర్హత సాధించినట్లు చెప్పారు. ఇంటర్మీడియెట్ పూర్తయ్యే వరకు ఏటా రూ.12వేల స్కాలర్‌షిప్ బాలికకు అందుతుందని చెప్పారు. ఆర్మూర్ మండలంలోని మగ్గిడి ప్రభుత్వ పాఠశాల నుంచి ఎన్ఎంఎంఎస్‌కు ఎనిమిది మంది తొమ్మిదో తరగతి విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్ఎం సరిత తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేయాలి

పనులను పరిశీలిస్తున్న జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

మాక్లూర్, జూన్ 14: బడిబాట కార్యక్రమంలో భాగంగా జడ్పీహెచ్ఎస్ చిన్నాపూర్, మామిడిపల్లిలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్‌ను జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు శుక్రవారం అందజేశారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఆయన పరిశీలించారు. ఎంపీడీవో జైక్రాంతి, ఎంపీవో శ్రీనివాస్, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **మినీ స్టేడియం నిర్మాణానికి విరాళం-** ముప్కాల్, జూన్ 14: మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇండోర్ మినీ స్టేడియానికి గ్రామానికి సామ నరేందర్‌రెడ్డి రూ.50వేల విరాళాన్ని అందించారు. ఆడబ్బులను గ్రామానికి చెందిన ఏలేటి లింగారెడ్డి ముప్కాల్ స్పోర్ట్ అకాడమీ సభ్యుడు అంజయ్యకు శుక్రవారం అందించారు.
- **పుస్తకాల్లో కేసీఆర్ పేరు తొలగించాలన్న ఆలోచన సరికాదు -** వేల్పూర్, జూన్ 14: తెలుగు పాఠ్యపుస్తకాల్లోని ముందుమాటలో తొలి తెలంగాణ సీఎం కేసీఆర్ పేరు తొలగించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన సరికాదని బీఆర్ఎస్ మండల కన్వీనర్ నాగధర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జయలలిత బొమ్మ ఉన్న బ్యాగ్‌లను స్టాలిన్ ప్రభుత్వం, జగన్ ఫొటోలున్న కిట్లను చంద్రబాబు ప్రభుత్వం అనుమతించాయని గుర్తు చేశారు.
- **సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి-** ఏర్గట్ల, జూన్ 14: మండలంలోని అన్ని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో శివచరణ్ అన్నారు. బట్టాపూర్‌లో ఎంపీడీవో, మండల కేంద్రంలో ఎంపీవో పంచాయతీ కార్యదర్శులు, వీవోఏ, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామాల వైద్య సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు జాకీర్, ఆకుల రవి, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.
- **నేడు ఇసుక వేలం -** రెంజల్, జూన్ 14: సీజ్ చేసిన ఇసుకకు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు వేలం నిర్వహిస్తామని తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీలా పేపర్‌మిల్ శివారులో అక్రమంగా నిల్వ చేసిన 50 ట్రాక్టర్ల ఇసుకను గుర్తించి సీజ్ చేశామని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు వేలంలో పాల్గొనాలని కోరారు.
- **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం-** మాక్లూర్, జూన్14: మాక్లూర్, బొంకన్‌పల్లి, దాస్‌నగర్, చిక్లీ, గుత్ప, కల్లడి, అమ్రూద్, మదన్‌పల్లి తదితర గ్రామాల్లోని 33/11 కేవీ సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో డీఈ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.
- **డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి-** ఆర్మూర్‌టౌన్, జూన్14: కొత్త బస్టాండ్ వద్ద డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలని సీపీఎంఎల్ నాయకులు శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యకు మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి వెంకటేశ్ తదతరులు పాల్గొన్నారు.
- **గేదెలకు టీకాల పంపిణీ -** మాక్లూర్, జూన్ 14: మదన్‌పల్లి, మదన్‌పల్లి క్యాంప్‌లో శుక్రవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గేదెలు, ఆవులకు గొంతువాపు, జబ్బవాపు నివారణ టీకాలు వేశారు. పశు వైద్యుడు కిరణ్ దేశ్‌పాండే మాట్లాడుతూ మాక్లూర్‌లోని పశు వైద్య కేంద్రంలో టీకాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాక్లూర్ పశు వైద్యాధికారి ఉమామసాహెర్, జేవీవో వినీత, సిబ్బంది పాల్గొన్నారు.
- **ఘనంగా యూనియన్ ఆవిర్భావ వేడుకలు-** ఆర్మూర్‌టౌన్, జూన్14: పట్టణంలోని బస్ డిపో ఆవరణలో ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ 11వ ఆవిర్భావ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యూనియన్ నాయకుడు రవి చంద్ మాట్లాడుతూ తమ యూనియన్ కార్మికుల పక్షాన అండగా నిలుస్తున్నదని అన్నారు.
- **పోస్టర్ల ఆవిష్కరణ-** భీమ్‌గల్, జూన్ 14: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లెందులో నిర్వహించనున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌కు సంబంధించిన పోస్టర్లను రాష్ట్ర నాయకుడు అల్తాఫ్ మండల కేంద్రంలోని దేశాయ్ బీడీ కంపెనీలో బీడీ ప్యాకర్లతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకుడు చిన్న నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.
- **కల్లెడి ఎస్ఎంసీ చైర్‌పర్సన్‌గా రచన-** ఆలూర్, జూన్14: మండలంలోని కల్లెడి గ్రామంలో ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ చైర్‌పర్సన్‌గా లడ్డూరి రచన శుక్రవారం ఎన్నికయ్యారు. ఆమెను హెచ్ఎం నాగరాజు, ఉపాధ్యాయులు సన్మానించారు. వైస్ ఎంపీపీ సుక్కి సుజాత తదితరులు పాల్గొన్నారు.
- **ధర్మారంలో చైన్‌స్నాచింగ్-** డిచ్‌పల్లి, జూన్ 14 : మండలంలోని ధర్మారం(బీ)లో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వెనుక వీధిలో కిరాణా దుకాణంలోకి వచ్చిన దుంగడులు మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును లాకెళ్లారు. ఎస్సై మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కిరాణా దుకాణంలో ఉన్న మొగుళ్ల వినోద వద్దకు శుక్రవారం సాయంత్రం ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు.. ఆమె మెడలో నుంచి బంగారు చైన్‌ను లాక్కొని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేశ్ తెలిపారు.

అప్పుల బాధతో ఆత్మహత్య

భీమ్‌గల్, జూన్ 14: అప్పుల బాధతో పట్టణానికి చెందిన ఒకరు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై హరిబాబు శుక్రవారం తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. భీమ్‌గల్ పట్టణానికి చెందిన మేడం నరేశ్ (50) అప్పుల బాధ భరించలేక ఈనెల 12న ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. కుటుంబ సభ్యులు వెతకగా శుక్రవారం పట్టణ శివారులోని అడ్డగుట్ట అటవీప్రాంతంలో మృతదేహం లభ్యమైంది. చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

ఇసుక, మొరం టిప్పర్ల పట్టివేత

నవీపేట, జూన్ 14: అక్రమంగా ఇసుక, మొరం తరలిస్తున్న టిప్పర్లను పట్టుకున్నట్లు ఎస్సై యాదగిరిగౌడ్ శుక్రవారం తెలిపారు. రెంజల్ మండలంలోని సాటాపూర్‌కు చెందిన దిల్షన్ అనే వ్యాపారి రెంజల్ మండలంలోని పలు గ్రామాల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడని అన్నారు. గురువారం రాత్రి రెంజల్ మండలం నుంచి ఇసుకను తరలిస్తుండగా అబ్బాపూర్(ఎం) వద్ద టిప్పర్‌ను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి జరిమానా నిమిత్తం తహసీల్దార్‌కు అప్ప చెప్పినట్లు ఎస్సై చెప్పారు. నిజామాబాద్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ అక్రమంగా టిప్పర్‌లో మొరం తరలిస్తుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. తహసీల్దార్ నుంచి ఫిర్యాదు తీసుకొని అక్రమంగా ఇసుక రవాణాపై క్రిమినల్ కేసు నమోదు చేస్తానని ఎస్సై పేర్కొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad** agreed to accord Loan to **Mallaram Chiranjeevi** S/o Mallaram Rajanna, Aged 38 Yrs, Occ:Business, R/o H.No.4-18/5, Gandhi nagar, Brahmanpally (V) Jakranpally (M), Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

Layout Plot No. 216 (Part), in Survey Nos. 146P, 147P, 148P, 149P, 157P and 158P, in T.L.P. No.98/2022/H, Lr.Roc.No. 13371/495/2022/H, Dtd.01.04.2022, admeasuring total site area of Plot 33'-0" X 50-0" = 1650.00 Sq.feets or 183.33 Sq.Yds or 153.28 Sq.Mts, situated at Brahmanpally Village of Jakranpally Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Brahmanpally under the jurisdiction of Regn. District: Nizamabad and Registration Sub-Dist.Armoor [Subject matter of the Regd.Sale Deed Doct No. 4236/2023 Dtd.06.07.2023 SRO Armoor] **Bounded by: North ::** Plot No.216 (Part) **South ::** Plot No.217, **East ::** 33'-0" wide road **West ::** Plot No.214

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar,Nizamabad Cell:9848094409

సమస్యలు పరిష్కరించాలి

మాక్లూర్, జూన్14: జిల్లావ్యాప్తంగా నెలకొన్న రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్ కార్యాలయం ఎదుట అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ